GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 279 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 07.04.2025 | పేజీలు : 3



## సన్నబియ్యం అన్నం రుచిచూసిన సీఎం

**లబ్ధిదారుడి ఇంట మధ్యహన్న భోజనం**

**టి మీడియా, ఏప్రిల్ 6,పినపాక ప్రతినిధి :**

సన్న బియ్యంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఏదో ఒకరోజు లబ్ధిదారుల ఇళ్లలో భోజనం చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆ పిలుపులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక కు చేరుకున్నారు. అక్కడి సన్న బియ్యం లబ్ధిదారుడు శ్రీను ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలసి సహపంక్తి భోజనం చేశారు.అదేవిధగా సీఎం వెంట వెళ్లిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రుల తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు కూడా అక్కడే సన్న బియ్యం అన్నం ఆరగించారు.

### రామ నామ స్మరణలతో...

# మారుమోగిన భద్రాద్రి

- వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం
- పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి దంపతులు

**టి మీడియా, ఏప్రిల్ 6,భద్రాచలంప్రతినిధి :**

భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మిథిలా మండపంలో ఉదయం 10.30 గంటలకు కల్యాణ పూజలు ప్రారంభమయ్యాయి. మధ్యహ్నం 12.30 గంటలకు పూర్తయ్యాయి. చతుర్వేదాలతో ఆశీర్వచనం : వేద మంత్రోచ్ఛరణ మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని శ్రీ సీతారామచంద్రుల వారి శిరస్సుపై పెట్టారు. ఇది శుభ ముహూర్తం. జగత్ కల్యాణ శుభ సన్నివేశం. తలంబ్రాల వేడుక అనంతరం బ్రహ్మ బంధనం వేశారు. దీన్ని బ్రహ్మముడి అంటారు. చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు. సాధారణంగా మంగళసూత్రంలో రెండు సూత్రాలు ఉంటాయి. ఇక్కడ భక్త రామదాసు ఎంతో వాత్సల్యంతో తయారు చేసిన పతకాన్ని కలిపి మూడు సూత్రాలను సీతమ్మవారికి ధరింపజేయడం ఈ క్షేత్రం ఆచారం.

ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రేడ్డి సతి సమేతంగా భద్రాచల సీతరామ చంద్రస్వామిని 11:35 నిమిషాలకు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ మర్యాదులతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.సీతారామచంద్ర స్వాములవారి కళ్యాణం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు ఉపాయంలోని లక్ష్మీ తయారు అమ్మవారి ఆలయంలో వేదపండితులు ఆశీర్వదించారు. సీఎంను సన్మానించిన ఆలయ అధికారులు సీతారాముల చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

**రామ నామ స్మరణలతో**

జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కల్యాణ వేడుక ఆదివారం భద్రాచలం లో కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి



కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు.లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్ఛారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఘ్నాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు.



స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా

పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు.కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జిలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి.

**లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య**

ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు.రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది.మిథిలా స్టేడియానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉప ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ. మంత్రి శ్రీమతి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి



కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు. పాల్గొన్న దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్.ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యదలు మేళతాళాలతో స్వాగతం పలికారు.

**స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణహై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి**

కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు. పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పట్టిస్ట బందో బస్తు ఏర్పాట్లు చేసిందిప్రముఖులు, రాజకీయ నాయకులు ఆలయానికి వచ్చిన వేళ పరిసరాల్లో పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు

# రాష్ట్రంలో కొత్తగా 16 నేషనల్ హైవేలు

- భూసేకరణ పూర్తి చేయాలంటూ
- సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి లేఖ

**టీ మీడియా,ఏప్రిల్ 6,హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ముఖ్యంగా జాతీయ రహదారుల విస్తరణ, అభివృద్ధి వేగవంతం చేయాలని భావిస్తున్నాయి. ఇప్పటికే అనేక కొత్త రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాయి. మరికొన్ని రహదారుల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం భూసేకరణ వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణలో రహదారులతోపాటు విమానాశ్రయాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు.తెలంగాణలో 2,500 కి.మీ మేర జాతీయ రహదారులు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం మరో 2,500 కి.మీ రహదారుల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు కాకుండా, రూ. 12,619.27 కోట్ల అంచనా వ్యయంతో 691.52 కిలోమీటర్ల పొడవున 16 జాతీయ రహదారులు నిర్మిస్తున్నట్లు



తెలిపారు. ఇందుకోసం 1,550.529 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 904.097 హెక్టార్ల భూమిని మాత్రమే సేకరించారు. మిగిలిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఇదివరకే లేఖలు రాసిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు.దాదాపు 66 సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రాంతం అంతటా మొత్తం 2,500 కి.మీ రహదారులు నిర్మించారని, గత 10 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం జాతీయ రహదారులను 2,500 కి.మీ నుండి 5,000 కి.మీకి రెట్టింపు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలలో కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా, వాటిలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ 11 సంవత్సరాలలో,

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులను నిర్మించింది రూ. 1,20,000 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ 11 సంవత్సరాలలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ. 1,20,000 కోట్లకు పైగా ఖర్చుతో జాతీయ రహదారులను నిర్మించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇది ఆయా ప్రాంతాల సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక పురోగతికి ఎంతో దోహదపడిందన్నారు. అంతేకాకుండా, అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోయాయి. రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయి. కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో, వాటిలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానించిన ఘనత ప్రధానమంత్రి మోదీకే దక్కుతుందని కేంద్ర మంత్రి తెలిపారు.అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రస్తుతం నిర్మిస్తున్న జాతీయ రహదారులకు అవసరమైన భూమిని సకాలంలో సేకరించి అందిస్తే, కేంద్ర ప్రభుత్వం సంబంధిత రహదారి ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం సాధ్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ విషయంలో వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని, సంబంధిత జాతీయ రహదారుల ప్రాజెక్టులకు అవసరమైన భూమిని సకాలంలో అందించి, నిర్ణీత సమయంలో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యర్థించారు.

### 'ఆయన దయ వల్లే

# వక్ఫ్ బిల్లు ఆమోదం


3లో..

# వృద్ధి రేటులో పురోగతి సాధించిన ఆంధ్రప్రదేశ్



**- దేశంలోనే రెండో స్థానం**

**టి మీడియా, ఏప్రిల్ 6,అమరావతి:**స్పష్టమైన ప్రణాళికలతో ఏపీ అభివృద్ధిని పరుగులు పెట్టించాలని భావిస్తున్న సీఎం చంద్రబాబు.. ఆ దిశగా మంచి ఫలితాలు సాధిస్తున్నారు. గతంలో వృద్ధి రేటులో వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్.. ఇప్పుడు ఎన్నో స్థానాలు ఎగబాకింది. కేంద్రం విడుదల చేసిన జాబితాలో 8.21 వృద్ధి రేటుతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో 9.18 శాతం వృద్ధి రేటుతో ఏపీ కంటే ముందు వరుసలో తమిళనాడు నిలిచింది. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. 15 శాతం వృద్ధి రేటు సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని చంద్రబాబు చాలా సందర్భాల్లో స్పష్టం చేశారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామి దేశంగా ఉంటుందని.. అప్పటికి తలసరి ఆదాయంలో దేశంలో నంబర్‌వన్ రాష్ట్రంగా ఏపీ ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అందుకోసం ఏం చేయాలనే ప్రణాళికలను కూడా సిద్ధం చేస్తున్నామని.. ఆ దిశగా ప్రజలు సహకరించాలని చంద్రబాబు కోరుతున్నారు.ఏపీలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాల్లో పురోగతి కనిపిస్తోంది. రాష్ట్రంలో విశాఖ లాంటి ప్రధాన ఓడరేవుల ద్వారా వాణిజ్యం పెరిగింది. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు విశాఖ ఓడరేవు 35.77 మిలియన్ టన్నుల ట్రాఫిక్‌ను నిర్వహించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే ఎంతో పెరిగింది. పునరుత్పాదక ఇంధన రంగంలో వేలాది కోట్ల పెట్టుబడులు పెరగడం వృద్ధి రేటు పెరగడానికి కారణం. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మెరుగుపడింది. పారిశ్రామిక విధానాల్లో సంస్కరణలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక ఆర్థిక మండళ్ల అభివృద్ధి, రవాణా సౌకర్యాల విస్తరణ లాంటివి ఈ వృద్ధికి కారణమమయ్యాయి. విశాఖలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు, అమరావతి రాజధాని నిర్మాణం వేగవంతం, రవాణా సౌకర్యాల విస్తరణ లాంటి ప్రాజెక్టులు కూడా ఈ వృద్ధికి ఊతమిచ్చాయి.వృద్ధి రేటును ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్ అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు సీఎం చంద్రబాబు. ప్రభుత్వ పాలసీలతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని.. వృద్ధిరేటు సాధించడం రాష్ట్ర ప్రజల సమష్టి విజయమన్నారు. బంగారు భవిష్యత్ కోసం కలిసి ప్రయాణాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.




# ఆహార భద్రత కార్డుల్లో కొత్త సమస్య

- పలుచోట్ల బంధువుల కార్డుల్లో చేరిన పేర్లు

**టి మీడియా, ఏప్రిల్ 6, మెట్‌పల్లి :**

పదేళ్ల తర్వాత తమ పేర్లు రేషన్ కార్డుల్లోకి ఎక్కుతున్నాయనే ఆశ వారికి నిరాశే మిగిల్చింది. ప్రభుత్వం తెలిపిన నిబంధనల ప్రకారం మీ సేవా కేంద్రాల్లో, ప్రజాపాలన కార్యక్రమాల్లో కొత్త రేషన్ కార్డులు, ఉన్న ఆహార భద్రత కార్డుల్లోకి పేర్లు చేర్చేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రక్రియ పూర్తయిందని, తమ పేర్లు రేషన్ కార్డుల్లోకి చేరాయని ఆన్‌లైన్‌లో చూడగా నివ్వరపోయారు. ఇంతకీ ఏం జరిగిందంటే?జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం బండలింగాపూర్‌కు చెందిన బోయినపల్లి సామ్రాట్, బోయినపల్ల శ్రీయాన్ పేర్లు నిజామాబాద్ జిల్లాలోని ధర్పల్లిలో, బొల్లి విహాన్ పేరు ఆదిలాబాద్‌లో, బండలింగాపూర్‌లోని పలు పేర్లు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో ఉన్న అత్తగారి రేషన్ కార్డుల్లో చూపించాయి. బరుకుంట్ల విహాన్, వేదాంశ్‌ల పేర్లు బండలింగాపూర్‌లోని ప్రమోద్ అత్తగారి కార్డులో చేర్చారు. అయితే ఇలా పదుల సంఖ్యలో జరిగాయనే తెలుస్తోంది.




### బంధువుల కార్డులో

ఆహార భద్రత కార్డుల్లో తమ కుటుంబసభ్యుల పేర్లు బంధువుల కుటుంబాల రేషన్ కార్డుల్లో చేరడంతో పలువురు పరేషాన్ అవుతున్నారు. కొత్తగా పెళ్లి చేసుకున్న పలువురు భార్య, పిల్లల పేర్లతో కొత్త రేషన్ కార్డుల కోసం గతంలో మీ సేవా కేంద్రాల్లో, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల కొత్తగా పేర్లు చేర్చారని తెలియడంతో పలువురు మీ సేవ కేంద్రాలకు వెళ్లి రేషన్ కార్డులను ఆన్‌లైన్లో డౌన్‌లోడ్ చేసుకొని చూసి షాక్ అయ్యారు. భార్య పిల్లల పేర్లు అత్తగారి ఆహార భద్రతా కార్డుల్లో చూపెట్టడంతో ఆందోళన వ్యక్తం చేశారు.

### అధికారులు స్పందించాలి

ఇన్నేళ్లు రేషన్ కార్డుల్లో పేర్లు చేర్పుకు ఎదురు చూస్తే తీరా మళ్లీ అవస్థలు తప్పడం లేదని బాధితులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వాటిని సరి చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీనివాస్‌ను 'ఈటీవీ భారత్' సంప్రదించగా, తాము దరఖాస్తులను పరిశీలించి డీఎస్‌వోకు పంపిస్తామన్నారు. సాంకేతిక లోపంతో అలా జరిగి ఉండవచ్చని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# మీడియాపై ఆంక్షలు

- విపక్ష నేతల అరెస్ట్‌లు

**టి మీడియా, ఏప్రిల్ 6,పినపాక ప్రతినిధి :**



భద్రాచలం సీతారామచంద్ర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి రానున్ననేపద్యంలో బూర్గంపాడు,భద్రాచలం పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. మరో కొద్ది క్షణాల్లో సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం చేరుకోనున్నారు. సారపాక ఐటిసి బిపిఎల్ స్కూల్ ప్రాంగణంలో హెలి ఫ్యాడ్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళుతున్న జర్నలిస్టులను పోలీసులు సైతం ఆంక్షలు విధిస్తూ నో పర్మిషన్ అంటూ వెనక్కి తిప్పి పంపరు.డిపిఆర్ఓ అందించిన వంటి జర్నలిస్టులకు మీడియా పాసులను కూడా తిరస్కరిస్తూ ప్రవర్తిస్తున్నారు. సారపాక గ్రామంలోని బూరం శ్రీనివాస్ ఇంటి వద్ద కూడా పోలీసులు ఆంక్షలు విధిస్తూ జర్నలిస్టులను అడ్డుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమం పై పోలీసుల ఆంక్షలు విధించడంతో ఇదెక్కడ చోద్యం అంటూ జర్నలిస్టులో విమర్శలు వెల్లువెత్తుతున్నారు.

### ముందస్తు అరెస్టు

భద్రాచలం సీతారాముడి కళ్యాణ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు తో రానున్నారు. తిరుగు ప్రయాణంలో బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని ఓ గిరిజన కుటుంబానికి చెందిన బూరం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి సాధారణ భోజనం స్వీకరించనున్న నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులు అడ్డు పడే అవకాశాలు ఉన్నందున శనివారం రాత్రి ముందస్తుగా అరెస్టు చేశారు.ఎన్నికల ఇచ్చిన హామీలు అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేసి పాల్వంచ రూరల్ కిన్నెరసాని పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్టు కాపాడిన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ అర్ధరాత్రి వేళ ఇంటికి వచ్చి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎప్పుడూ లేని విధంగా తామనీ స్టేషన్ స్టేషన్ మార్చుకుంటూ పాల్వంచ మండలం రూరల్ పోలీస్ స్టేషన్ అయినా కిన్నారసాని పోలీస్ స్టేషన్ తరలించడం హేమమైన చర్య అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అరెస్ట్ అయిన వారిలో బూర్గంపాడు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్, యూత్ నాయకులు చైతన్య రెడ్డి, చల్ల కోటి పూర్ణచంద్రరావు, సురేష్, చారి తదితరులు ఉన్నారు.

## ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 6, మేడ్చల్:**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి వేడుకల్లో రాష్ట్ర యువ నాయకులు బొంగు నూరి కిషోర్ రెడ్డి, పరుష శ్రీశైలం యాదవ్ పాల్గొని సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



## జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణకు ఆహ్వానం

**టీ మీడియా,ఏప్రిల్ 6,గోదావరిఖని :**



జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కు ఆహ్వానం ఇచ్చిన సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్.బీసీ ఉద్యమ నేత,బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ని కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఏప్రిల్ 11 నాడు స్థలం ఓసీపీ-5 గోదావరిఖని లో ముఖ్య అతిధిగా హాజరు కావాలని హృదయపూర్వకంగా ఆహ్వానించటం జరిగినది. దానికి వారు సహృదయం తో స్పందించి రావటానికి అంగీకరించినదుకు సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున వారికీ హృదయపూరక ధన్యవాదాలు.ఈ కార్యక్రమానికి బీసీ లెసన్ ఆఫీసర్ పెరుమాల్ల శ్రీనివాస్,కైలాస కోటి శ్రీనివాస్(బేబీ శ్రీను),జెల్లా గజేందర్,సింగరేణి బీసీ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారి దీవెనలు మనందరిపై ఉండాలి

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**



శ్రీ సీతారాముల వారి చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గోపాల్పేట్మండల కేంద్రంలో కోదండరామలయంలో, మండలం లోని జయన్న తిరుమలాపురం,బుద్ధారం గ్రామలలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. ఈ సంవత్సరం ప్రజలంతాసుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, మంచి వర్షాలు కురిసి, మంచి పంటలు పండాలని రైతులకు మంచి రాబడి రావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోపాల్పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటర్ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, ఎంపీటీసీ శేఖర్,అంజి, లోకేశ్వర్ రెడ్డి, బాలేశ్వర్ పాల్గొన్నారు.

## మూడు నెలలు కావస్తున్న వీధి దీపం వెలిగించరా

- కార్యదర్శి ను అడిగి 15 రోజులైనా పట్టదా

**టి మీడియా, ఏప్రిల్ 6,వేంసూరు :**



ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని వ్యాపార కేంద్రమైన మర్లపాడు గ్రామ%శీ%లోని భీమవరం వెళ్ళే రహదారిలో బిసి కాలనీ సమీపంలో సుమారుగా వీధి దీపం వెలగక మూడు నెలలు కావస్తున్న వెలిగించరా ఎంపీడీఓ సారు అని సిఐటియు గ్రామ అధ్యక్షులు పర్సా అప్పారావు ఆదివారం మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి గత 15 రోజుల క్రితం కార్యాలయం వద్దకు మండల సిఐటియు కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ను తోడ్కొని వెళ్ళి సమస్య తీవత్రను వివరించగా మూడు రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని ఆరు రోజులు తరువాత చరవాణి ద్వారా అడిగితే ఇంకా అవలేదా చూస్తా అని అంటూ ఆర్చర్యానికి గురి చేశారని నేటికి వీధి దీపం వెలిగించిన పాపాన పోలేదని మూడు నెలల కాలంలో రెండు మూడు సార్లు వీధి దీపాలు మరమత్తులు చేశారని ఆ సమయంలో అక్కడికి వెళ్ళి తెలిపితే వేస్తామని తెలిపి వేయలేదని ఇకనైనా వేయాలని అప్పారావు కోరారు.



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**టి మీడియా, ఏప్రిల్ 6, ముదిగొండ**



ముదిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలో వెంచేసి ఉన్న కోదండరామాలయంలో వైభవంగా కల్యాణ క్రతువు నిర్వహించిన ఆలయ కమిటీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించడానికి భారీగా భక్త జనం తరలి వచ్చారు. అనంతరం ఆలయ కమిటీ గ్రామ ప్రజలు దాతల సహకారంతో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదానం కార్యక్రమాన్ని ఆదివారం మధ్యాహ్నం గ్రామ పెద్దలు గుడిపూడి బుచ్చిరామయ్య, కందుల శంకరయ్య, కందుల బాలచందర్, గంట కృష్ణ, కందుల భాస్కర్‌రావు, గంట వెంకట్రావు, కట్ల సత్యనారాయణ, కాంతారావు, కృష్ణ మోహన్, బాబురావు, చిర్ర శ్రీను, బంక లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, వీరబాబు, గంట ఉప్పలి, గోపయ్య, సైదులు , నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

- డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షులు డి. శంకర్ రావు

**టీ మీడియా, ఎప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**



అప్పాయిపల్లిలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన డీసీసీబీ ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు డి. శంకర్ రావు. నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్రం లో ఇంటింటికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక మైనదని,డీసీసీబీ ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు డి. శంకర్ రావు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వనపర్తి మండలం అప్పాయి పల్లి గ్రామంలోని రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డీసీసీబీ ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు డి. శంకర్ రావు ప్రారంభించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్న బియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ 5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3309మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు.ఇందుకు సంబంధించి 1,59353 తెల్ల రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున 5,22,363 మందికి ఈ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న మని వివరించారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి. రామా రావు, మాజీ ఉప సర్పంచ్ డి. రాంచందర్ రావు, కాంగ్రెస్ నాయకులు వి. బుచ్చన్న, వి శ్రీనివాసులు, వి ఓ ఏ బి. కరుణాకర్, చిన్న వెంకటయ్య, రేషన్ షాపు డీలర్ డి. సరళ, బసరత్ ఆనంద్, కాశమోని చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జగదభి రాముడి కళ్యాణం

- భక్తులతో కిక్కిరిసిన రామాలయం

**టి మీడియా, ఏప్రిల్ 6, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండలంలోని మొండి కుంటలో నూతనంగా నిర్మించిన సీత లక్ష్మణ్ హనుమంత్ సమేత శ్రీరామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా జగదభిరాముడి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మార్చి 9న ఆలయంలో దేవతా మూర్తుల ప్రాణ ప్రతిష్ట నిర్వహించి, నెలలోపే నూతన రామాలయంలో రాములోరి కళ్యాణం రావడంతో ఆలయ కమిటీ సభ్యులు రెట్టింపు ఉత్సాహంతో ఆలయాన్ని తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ చైర్మన్ మద్రి మల్లారెడ్డి, మిట్ట కంటి రాంరెడ్డి దంపతులతో పాటు మరో 25 మందికి పైగా పీటలపై కూర్చున్న దంపతుల చేత, ఆలయ పూజారి అమరవాది రాహులా చార్యులు ముత్యాల, గోటి తలంబ్రాలతో అభిజిత్ ముహూర్తాన సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం మొండి కుంటలోని వాడవాడనా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.




## ఆకాశమంత పందిరిలో రాములోరి కళ్యాణం

- ముఖ్య అతిథులుగా విచ్చేసిన తుమ్మల యుగంధర్

**టి మీడియా, ఏప్రిల్ 6 ఖమ్మం :**



ఖమ్మం నగరంలోని చెరువు బజార్ లో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ఆకాశమంత పందిరిలతో వీణ వాయిద్యాలతో పచ్చని మామిడాకుల తోరణాల మధ్య వేదమంత్రాలతో శ్రీ సీతా రాముల వారి కళ్యాణం కన్నుల పండగగా ఘనంగా జరిపారు. శ్రీ సీతారాముల వారి కల్యాణానికి ఆలయ చైర్మన్ మాజీ మాదూరి సైదారావు దంపతులు తో వీసరి అంజయ్య తదితరులు పీటల మీద కూర్చున్న వాళ్లు కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలను సమర్పించి సీతారాముల కల్యాణం ఘనంగా జరిపించారు. దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల ఉన్న భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారినీ దర్శించుకొని ఆశీర్వతులయ్యారు.. అదేవిధంగా ముఖ్య అతిథులుగా , తుమ్మల యుగంధర్, విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ప్రసాధవితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, జానీ పాషా, అబ్బాస్, నాగేశ్వరరావు, రాంబాబు, వెంకన్న బాబు, ధనాలకోట రవికుమార్, రచ్చ రామారావు, సౌమ్య, చంద్రిక, విజయలక్ష్మి, సంధ్య, మరియు డివిజన్ స్థానికులు, తదితరులు పాల్గొన్నారు...

## ముత్యాల తలంబ్రాలను సమర్పించిన మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఆర్సీ జీవెలర్స్ అధినేత రామేశ్చంద్ర

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**



శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా వనపర్తి పట్టణంలోని అన్ని దేవాలయాల్లో సీతారాముల వారికి వాకిటి శ్రీధర్ వైస్ చైర్మన్ రమేష్ చంద్ర ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేలాది మంది భక్తులు పోల్గొన్న కల్యాణాల్లో శ్రీ సీతారామ కళ్యాణం గణంగా జరిగింది. రామాలయం ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేలాది మంది భక్తులు పోల్గొన్న వెంకటేశ్వర దేవాలయం బాలాంజనేయ కన్యకపర్మేశ్వరి నాగవరం మర్రికుంట పీర్లగుట్ట రాంనగర్ కాలనీ రాజానగరం జగత్పల్లి అచ్యుతాపురం దేవాలయాల్లో ముత్యాల తలంబ్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రామరాజ్యం రావాలని తెలంగాణ లో రామరాజ్యం తేవడం కేవలం కెసిఆర్ కు మాత్రమే సాధ్యం అవుతుందని మళ్లీ కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని పూజలు చేశారు. కార్యక్రమంలోఉంగ్లం తిరుమల్, ఆవుల రమేష్, బలేశ్వరయ్య, విశ్వనాథం కలకొండ, అనంతమ్మ, జగదీష్ పాల్గొన్నారు.

## రాములవారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో నాయకులు


**టీమీడియా, ఏప్రిల్ 6,మేడ్చల్,:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కోలన్ తులసి రెడ్డి కాలనీ లో శ్రీ రామ నవమి సందర్భంగా నిర్వహించిన రాములవారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్ తో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిరా,వరగాని వాసు,ఏలూరి సత్యా,మధుసూదన్,బండ్ల విజయ్,బత్తుల చిరంజీవి,దాసరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన టోర్నమెంట్

**టీ మీడియా, ఏప్రిల్ 06, చిన్నంబావి:**



చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణ్ రావు, పాల్గొని విజేతలకు నగదు బహుమతులను అందజేసి క్రీడకారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ చక్రవర్తి, వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ మధు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్యోన్య జీవితానికి సీతారాములు ఆదర్శం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**



భార్యాభర్తల అనుబంధానికి అన్నదమ్ముల అనురాగానికి, తండ్రి కొడుకుల మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సీతారాములు అందరికీ ఆదర్శప్రాయులని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శ్రీరామనవమి సందర్భంగా గోపాల్పేట మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలోని సీతారామ లక్ష్మణులకు ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారద రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు.అనంతరం వనపర్తి పట్టణం మర్రికుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంద భార్గవి, వనపర్తి మండల మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, శివన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 45వఆవిర్భావ దినోత్సవం

**టి మీడియా, ఏప్రిల్ 6, పినపాక ప్రతినిధి:**



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం అశ్వాపురం మరియు మొండికుంటలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మొండికుంటలో పార్టీ జెండాను ఆవిష్కరించిన బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పోడియం బాలరాజు మాట్లాడుతూ,1980 ఏప్రిల్ 6న ఏర్పడిన భారతీయ జనతా పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తూ,నరేంద్ర మోదీ నాయకత్వంలో మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ దేశాభివృద్ధి కొరకు అనేక సంస్కరణలను తీసుకువచ్చిందని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతకర్తలైన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల కనుగుణంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య, సురకంటి లింగారెడ్డి, గోసుల రాములు, మాదిరెడ్డి వెంకటరెడ్డి,సురకంటి మల్లారెడ్డి, పసునూరి సురేష్,యాస సురేష్ రెడ్డి, కోలా భాస్కర్, బండ్ల నాగేశ్వరరావు, వంశీ, నవీన్, కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

**టీ మీడియా , ఏప్రిల్ 6 , నర్వ:**



శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం నర్వలోని రామాలయం వద్ద సీతారాముల కళ్యాణం ఉత్సవం గ్రామస్తుల, ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు,, ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు %శ్రీ%నిర్వహించి కళ్యాణోత్సవాన్ని , ఘనంగా జరిపారు , ఈ కళ్యాణోత్సవానికి గ్రామములోని ప్రజలు పాల్గొని అక్షింతలు చల్లారు, అనంతరం అన్నదానం దాత మాదిరెడ్డి రవీందర్ రెడ్డిలు, పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు, సాయంత్రం పల్లకి సేవా కార్యక్రమాన్ని పురవీధుల గుండా ఊరేగించారు, ఈ కార్యక్రమాలలో గ్రూప్ యువత, మాలయ గుడి కమిటీ సభ్యులు మస్తులు తదితరులు పాల్గొన్నారు .

